క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఆలయంలో సివిల్‌ జడ్జి పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న జూనియర్‌ సివిల్‌ జడ్జి మారుతి ప్రసాద్‌

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హుజూర్‌నగర్‌ కోర్టు జూనియర్‌ సివిల్‌ జడ్జి మారుతి ప్రసాద్‌ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామానికి చెందిన బాలెబోయిన పిచ్చయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ కొడారు వెంకటేశ్వర్లు, పూజారి రజినీకాంత్‌ ఆచార్యులు, సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కళ్యాణ్‌



కోదాడరరల్‌ : భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోదాడకు చెందిన రౌతు కళ్యాణ్‌ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి, కనగాల నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం

కోదాడరూరల్‌ : రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యమని కాపుగల్లు పీఏసీఎస్‌ చైర్మన్‌ నంబూరి సూర్యం అన్నారు. మంగళవారం స్థానిక పీఏసీఎస్‌ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ జానివియా, డైరెక్టర్లు రమేష్‌, వీరయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, రోశయ్య, వీరబాబు, సులోచన, అచ్చమ్మ మాజీ సర్పంచ్‌ తొండపు సతీష్‌ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

కోదాడరూరల్‌ : విద్యార్థులు పాఠశాల, కళాశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మిమిక్రీ కళాకారుడు ఉపేందర్‌ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎంఎస్‌ జూనియర్‌ కళాశాలలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ పట్టుదలతో చదువుకుంటేనే లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌ విద్యాసంస్థల సీఈఓ ఎస్‌ఎస్‌రావు, అధ్యాపకులు ఉన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతా హీ సేవ'



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

మఠంపల్లి : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెదవీడు, కామంచికుంటతండా, గుర్రంబోడుతండా, కృష్ణాతండాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ బి.శ్రీనివాస్‌, పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సుధాకర్‌నాయక్‌, ఏపీఓ ఉమాదేవి, కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రోత్సవాల ఏర్పాట్లపై సమావేశం

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో అక్టోబర్‌ 3వ తేదీ నుంచి 13 వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయంలో ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, గ్రామపెద్దలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ శ్రీధర్‌, మున్సిపల్‌ చైర్మన్‌ బచ్చలకూరి ప్రకాశ్‌, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రాంమోహన్‌రావు, అయ్యప్ప ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయం చైర్మన్‌ చిత్తనూరి సత్యనారాయణ, నాగ మాధవరావు, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, సైదయ్య, అజయ్‌, వెంకటరమణారెడ్డి, దుర్గారావు, సైదిరెడ్డి ఉన్నారు.

మరమ్మతులపై జాప్యం

కోదాడరూరల్‌ : ఇటీవల కోదాడ మండలంలో కురిసిన భారీ వర్షానికి రహదారులు కొట్టుకుపోయి అధ్వానంగా తయారయ్యాయి. కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్‌ ఫ్లైఓవర్‌ బ్రిడ్జి నుంచి ఎర్రవరం శివారు వరకు పలు చోట్ల రోడ్డు మార్జిన్‌ కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కొన్నిచోట్ల అధికారులు మరమ్మతులు చేసినప్పటికీ రోడ్లు ప్రమాదకరంగానే ఉన్నాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలోని గోల్డెన్‌ సిటీ రోడ్డు సమీపంలో, గుడిబండ శివారు, తొగర్రాయి వంతెన వద్ద, కూచిపూడి గ్రామ సమీపంలో రోడ్డు మార్జిన్‌ కొట్టుకుపోయింది. వాహనదారులు చూసుకోకుండా రోడ్డు అంచుకు వెళితే అనుకొని ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు కోతకు గురైన రోడ్డు మార్జిన్‌లను గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



తొగర్రాయి వద్ద కోతకు గురై ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

కట్ట పనులు చకచకా

చిలుకూరు : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని నారాయణపురం చెరువు గండి పడి నాలుగు చోట్ల తెగింది. దీంతో వందల ఎకరాల వరి పంట వరద నీటిలో మునిగి పూర్తిగా దెబ్బతిన్నాయి. కాగా, ప్రస్తుతం చెరువు నీరు ఖాళీ అయింది. దీంతో ప్రభుత్వం చెరువు కట్ట మరమ్మతులకు రూ.1.50 కోట్లను మంజూరు చేయగా, ఇరిగేషన్‌ అధికారులు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. మరో 15 రోజుల్లో పనులు పూర్తి కావచ్చని అంచనా వేస్తున్నారు. చెరువు కట్ట నిర్మాణ పనులు పూర్తియితే చెరువును నింపుతారు.



చెరువు కట్ట నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

బురదమయమైన రోడ్డుపై నాటు వేసి నిరసన



రోడ్డుపై నాటు వేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే 50 ఫీట్ల రోడ్డులో ఇటీవల కురిసిన వర్షానికి బురదమయంగా మారింది. మంగళవారం దీంతో రోడ్డుపై బీఆర్‌ఎస్‌ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్‌ ఆధ్వర్యంలో రాజీవ్‌ సొసైటీ చైర్మన్‌ బాదె నాగరాజు, అడ్వకేట్‌ చిత్రం విశ్వనాథం, కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జునలతో పాటు పలువురు కార్యకర్తలు వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాపోలు నవీన్‌కుమార్‌ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుండడంతో ప్రజలు ఈ దారిలో వెళ్తుంటారని, ఈ రోడ్డు అధ్వానంగా తయారైనా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అదే విధంగా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో డ్రెయినేజీ, పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వీధి లైట్లు కూడా సరిగా వెలగడం లేవని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, గోపి, రవి, లీలా, జానకమ్మ, యాదమ్మ, ఉమ, పద్మావతి, హుసేనమ్మ, ఉమారాణి తదితరులు ఉన్నారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు



ఎర్రవరంలో దూడను పరిశీలిస్తున్న డాక్టర్‌ శ్రీనివాసరావు

కోదాడరూరల్‌ : పాడి రైతులు పశువుల కోసం జాతీయ ఉచిత గర్భధారణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్‌ డి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రవరం ప్రాథమిక పశువైద్యశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి మాట్లాడారు. లింగనిర్ధారిత వీర్యకణాలతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే 90 శాతం ఆడదూడలు పుట్టే అవకాశం ఉందని తెలిపారు. తద్వారా పాడి సంతతి అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు పశువులు, జీవాల్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాడి ఉన్న రైతులు తమ భూమిలో పశుగ్రాసం పెంచుకుంటే అధిక పాల దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్‌ మధు, సిబ్బంది ఈ.శరత్‌, నాగులీమీరా, నలజాల రామారావులు ఉన్నారు.

మోదీ పదేళ్ల పాలనలో అభివృద్ధి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి



ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

కోదాడరూరల్‌ : నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశం కోసం యువత బీజేపీలోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్‌, వంగవీటి శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, భాగ్యరాజ్‌, కిట్టు, వెంకటేష్‌, నరేష్‌, పటేల్‌ ఉన్నారు.

టీఎస్‌ యూటీఎఫ్‌ కార్యవర్గం ఎన్నిక



రెడ్డిపల్లి శ్రీనయ్య



అక్కయ్యబాబు



నాగేశ్వరరావు



వెంకట్‌రెడ్డి



పగిళ్ల వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ నేరేడుచర్ల మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌.అనిల్‌కుమార్‌ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రెడ్డిపల్లి శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శిగా బుడిగె అక్కయ్యబాబు, ఉపాధ్యక్షులుగా మారం మాధవి, యారగాని రామానుజం, కోశాధికారిగా నాయిని గోపి, కార్యదర్శులుగా శ్రీనివాస్‌రావు, ఎ.అన్నపూర్ణ, వై.జానయ్య, బి.మంజుల ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆడిట్‌ కమిటీ కన్వీనర్‌ నల్లపు సాంబయ్య, టీఎస్‌ యూటీఎఫ్‌ నాయకులు నాగండ్ల నర్సింహారావు, ఎల్‌.శ్రీనివాస్‌రావు, మధు, పరుశరాములు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ గరిడేపల్లి మండలం నూతన కమిటీని మంగళవారం ఎన్నికల పరిశీలకుడు రణబోతు రవీందర్‌ సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బానావత్‌ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జిన్నారెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తూము రేణుక, బెగ్గలం కిషోర్‌బాబు, కోశాధికారిగా బూస వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్‌, నల్లపు సాంబయ్య, కసిరెడ్డి బాలసైదిరెడ్డి, చెన్నబోయిన కృష్ణయ్య, చీకటి సైదులు, రావుల రాంబాబు, కోటేశ్వరరావు, పిట్టా వీరస్వామి, కిషోర్‌బాబు, నవీన్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : టీఎస్‌ యూటీఎఫ్‌ పాలకవీడు మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సీనియర్‌ నాయకుడు రెడ్డిపల్లి శ్రీను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా పగిళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఎల్‌.విజయశేఖర్‌, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు, టి.రమాదేవి. కోశాధికారిగా కె.హరికృష్ణ, కార్యదర్శులుగా యం.శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే.తహేలాబేగం, వాయిస్‌ ఆఫ్‌ తెలంగాణ కన్వీనర్‌గా పి.వెంకటేశ్వర్లు, ఆడిటర్‌గా కె.సైదులును ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న కాసాని వెంకటేశ్వర్లు

కోదాడరూరల్‌ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని కూచిపూడి ఆర్‌ఎంపీ వైద్యుడు కాసాని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కోదాడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రూ.10వేల విలువ చేసే క్రీడా దుస్తులను ఆయన అందజేసి మాట్లాడారు. అనంతరం మండల స్థాయిలో నిర్వహించిన పాఠశాల క్రీడాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, పీడీ ప్రభాకర్‌, ఉపాధ్యాయులు సుధాకర్‌, శ్రీనివాస్‌, సతీష్‌, మోతీలాల్‌, ప్రసాదరావు, ఉపేందర్‌ ఉన్నారు.

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్‌ ఆవిర్భావ దినోత్సవం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్‌ విజయనాయక్‌, అధ్యాపకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్‌ విజయనాయక్‌ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా భావం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం అధికారి కర్నాటి శ్రీధర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరణి ఉద్యోగుల సంఘం నుంచి ఆపరేటర్‌ తొలగింపు

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌ తహసీల్దార్‌ కార్యాలయ ధరణి ఆపరేటర్‌ వత్సవాయి జగదీష్‌పై వచ్చిన భూబదలాయింపు ఆరోపణలు రుజువు కావడంతో ఆయనను ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్‌ ఆదేశాల మేరకు సంఘం నుంచి తొలగిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెన్నగాని పురుషోత్తం ప్రకటించారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మృతుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

మునగాల : వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.25వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ముందుగా ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన సీపీఎం నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శులుగా కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, ఉప్పుల పిచ్చమ్మ, గడ్డం వెంకన్న, కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్‌, దేవరం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకయ్య, గోపాలం పాల్గొన్నారు.


ఎండిపోతున్న వరి పంట పరిశీలన



కాగితరామచంద్రాపురం వద్ద ఎండిపోయిన పొలాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ యల్లయ్య

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం సమీపాన 132 కిలో మీటరు వద్ద ఈ నెల 1న సాగర్‌ ఎడమ కాల్వకు గండి పడింది. దీంతో గత 24 రోజులుగా సాగు నీరందకపోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయి. జిల్లా కలెక్టర్‌ తేజస్‌ నంద్‌లాల్‌ పవార్‌ ఆదేశాల మేరకు కోదాడ ఏడీఏ డి.యల్లయ్య కాగితరామచంద్రాపురం గ్రామంలో ఎండిపోతున్న పొలాలను మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి దేవప్రసాద్‌, ఏఈఓలు రేణుక, పిచ్చయ్య, మౌనిక, ఉప్పయ్య, రైతులు పాల్గొన్నారు.

కంపోస్ట్‌ ఎరువు తయారీపై అవగాహన ఉండాలి



బాలికల ఉన్నత పాఠశాలలో శ్రమదానం చేస్తున్న మున్సిపల్‌ సిబ్బంది, విద్యార్థులు

హుజూర్‌నగర్‌ : కంపోస్ట్‌ ఎరువు తయారీపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్‌ కమిషనర్‌ యాకుబ్‌పాషా అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్‌ వుడ్‌ పాఠశాలలో విద్యార్థులకు పారిశుద్ధ్యం, స్వచ్ఛతపై అవగాహన కల్పించి వారిచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. విద్యార్థులకు తడి, పొడి చెత్త వేరు చేయడం, కంపోస్ట్‌ ఎరువు తయారు చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో పాఠశాలల హెచ్‌ఎంలు లతీఫ్‌, లూర్దుమారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ అశోక్‌, ఆయా వార్డు అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం

కోదాడరూరల్‌ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో జరగబోయే టీఎస్‌ యుటీఎఫ్‌ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దామని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం గుడిబండ, తొగర్రాయి, కూచిపూడి, గణపవరం గల ప్రభుత్వ పాఠశాలల్లో యూటీఎఫ్‌ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. జిల్లా సభలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు సంఘ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. నాగేశ్వరరావు, ఆర్‌.ధనమూర్తి, సభ్యులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : సీఐ



జ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభిస్తున్న సీఐ చరమందరాజు తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం మండలంలోని కరక్కాయలగూడెంలో గల జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి వాలీబాల్‌, ఖో- ఖో క్రీడా పోటీలను ఎంఈఓలు సైదానాయక్‌, చత్రునాయక్‌లతో కలిసి ఆయన జ్యోతి వెలగించి క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు క్రీడలతో క్రమశిక్షణ అలవడి భవిష్యత్‌లో గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ పాస్ట్‌ అందరిని అలరించింది.

కాగా, 14 నుంచి 17 సంవత్సరాల లోపు బాలురకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ హెచ్‌ఎం బొల్లం వెంకటేశ్వర్లు, స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ కార్యదర్శి దేవిశెట్టి రవి, రిటైర్డ్‌ హెచ్‌ఎంలు అంకతి అప్పయ్య, లక్ష్మీనారాయణ, పోలీస్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ నిర్వాహకులు నాగేంద్రబాబు, వంశీ, మాజీ సర్పంచ్‌ కీత జయమ్మ ధనమూర్తి, మాజీ ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, పీఈటీ మౌనయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ నిర్మూలనపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌, అధ్యాపకులు, విద్యార్థులు

హుజూర్‌నగర్‌ : ప్రతి విద్యార్థి ఎన్‌ఎస్‌ఎస్‌ లో చేరి తమ వంతుగా సమాజ సేవ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ బి.శ్రీనివాస్‌ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగాలు- 1, 2 ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్‌ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్లతో కలిసి ప్లాస్టిక్‌ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ ప్రిన్సిపాల్‌ రామారావు, ప్రోగ్రాం అధికారులు బాలరాజు, నాగార్జున, ప్రియాంక, డాక్టర్‌ నగేష్‌, వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సేవ, శ్రమ ముఖ్యం

జీవితంలో ప్రతి ఒక్కరికీ సేవ, శ్రమ ముఖ్యమైనవని ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్‌ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రియదర్శిని కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్‌ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం అధికారులు జక్కుల రమేష్‌, పి.శిరీష, కె.లక్ష్మణరాజు, ప్రిన్సిపాళ్లు రవీందర్‌, బాలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

మునగాల : విద్యార్థులు చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని ఆకుపాముల శివారులో గల మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్‌ స్కూల్‌ కమ్‌ జూనియర్‌ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు. సెల్‌ఫోన్లు, టీవీలు, సోషల్‌ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. స్కూల్‌ క్యాంపస్‌ దాటి అనుమతి లేకుండా బయటకు రావద్దని, చెడు సహవాసాలు చేయకూడదన్నారు. ఎవరైన గంజాయి సేవించినా, విక్రయించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్‌, పాఠశాల ప్రిన్సిపాల్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



చిలుకూరు : అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి అక్షరాభ్యాసం చేస్తున్న అధికారులు

కోదాడరూరల్‌ : పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన పోషణ్‌ అభియాన్‌ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ సరిత, కార్యదర్శి అహ్మాదా, అంగన్‌వాడీ టీచర్‌లు ఉన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు : పౌష్టికాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని డిప్యూటీ తహసీల్దార్‌ కరుణశ్రీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ సునిత అన్నారు. మంగళవారం చిలుకూరు గ్రామంలో ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ ప్రియాంక, కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్‌, పోషణ్‌ అభియాన్‌ కోఆర్డినేటర్‌ రాజేష్‌, హెల్త్‌ అసిస్టెంట్‌ శ్రీనివాస్‌, లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు సిరికొండ కవిత, జయలక్ష్మి, లక్ష్మి, సరస్వతి, నిర్మల, జ్యోతి, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌ క్లబ్‌ సభ్యులు

గరిడేపల్లి : మండలంలో పన్నెండు మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంగళవారం నేరేడుచర్ల లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో క్లబ్‌ అధ్యక్షుడు జిలకర రామస్వామి అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చత్రునాయక్‌, క్లబ్‌ జోన్‌ చైర్మన్‌ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్‌ చైర్మన్‌ బట్టు మధులు మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర పవిత్రమైందన్నారు. కార్యక్రమంలో సుందర్‌ నాగయ్య, నట్టే శ్రీనివాస్‌, నరసకుమారి, కొండా లింగయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యూటీఎఫ్‌ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎస్‌టీయూ అధ్యక్షుడు నరసింహారావు, సీనియర్‌ స్కూల్‌ అసిస్టెంట్‌ తాడికొండ రవీందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వై.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సయ్యకు నివాళి

కోదాడరూరల్‌ : విశ్రాంత ఉద్యోగుల సంఘానికి ఎర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్‌ భవన్‌లో నిర్వహించిన లక్ష్మీనర్సయ్య సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోదాడ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, సుదర్శన్‌రెడ్డి, హమీద్‌ఖాన్‌, బొల్లు రాంబాబు, పందిరి రఘువరప్రసాద్‌, పొట్టా జగన్‌మోహన్‌రావు, గడ్డం నరసయ్య తదితరులు ఉన్నారు.